# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 413 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,బుధవారం.16.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## పంచాయతీ ఎన్నికలు.. కలెక్టర్లకు కీలక ఆదేశాలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15

తెలంగాణ : పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చింది. పోలింగ్ సిబ్బంది డేటాను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని సూచించింది. ఫిబ్రవరిలో నమోదైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను పునఃపరిశీలించాలని తెలిపింది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండలం, పంచాయతీలు, వార్డుల సంఖ్య ఆధారంగా వివరాలు ఉండాలంది. దీంతో త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

## బాబు-రేవంత్‌భేటీవివాదం సద్దుమణుగుతుందా?




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15

పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుపై ఇరు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతున్న వేళ సీఎంల భేటీకి కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ ప్రాజెక్టుతో ఇరు రాష్ట్రాలకు ప్రయోజనం ఉంటుందని ఏపీ సీఎం సి బి ఎన్ పలుమార్లు చెప్పారు. తాను వివాదాలు కోరుకోవట్లేదన్నారు. అటు, సీఎం రేవంత్ సైతం కూర్చొని మాట్లాడుకుంటే జల వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. దీంతో వీరిరువురి భేటీ జరిగితే వివాదం సద్దుమణుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## లోక్సభలో కొత్త అటెండెన్స్ వ్యవస్థ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15

పార్లమెంట్లో ఎంపీలకు డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఈ కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు లోక్సభప్రకటించింది. ఎంపీలకు కేటాయించిన సీట్లలో నుంచి ఎలక్ట్రానిక్ అటెండెన్స్ నమోదు కానున్నాయి. జూలై 21 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డిజిటల్ అటెండెన్స్ అమలు కానున్నట్లు లోక్సభతెలిపింది.

## గోషామహల్, జూబ్లీహిల్స్ పోటీకి సిద్ధంమాధవి లత



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15

బీజేపీ మద్దతు లేకుండా రాజాసింగ్ ఎమ్మెల్యేగా గెలిచాడా అని మాధవీలత ప్రశ్నించారు. మహిళలను ఇతర మతాల వారిని దూషించడం హిందుత్వమా అని ఫైర్ అయ్యారు. హైదరాబాద్ ఎంపీ ఎన్నికల్లో రాజాసింగ్ తనకు సహకరించకపోవడాన్ని తప్పుబట్టారు.జూబ్లీహిల్స్, గోషామహల్ ఎక్కడ పోటీ చేయమన్నా పోటీ చేస్తానని చెప్పారు.

## నాలుగు రోజులు పాటు ఇంచార్జ్ "ముఖ్యమంత్రి"గా బాధ్యతలు చేపట్టనున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 15

సీఎం చంద్రబాబు సింగపూర్ టూర్ నేపథ్యంలో పవన్ కి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించినున్న సీయం చంద్రబాబు..!! ఈ నెల 26 నుంచి 30 వరకు సింగపూర్‌లో సీఎం చంద్రబాబు బృందం టూర్ సీఎం వెంట మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్ వెళ్లానున్నారని సమాచారం....

## 71 జీపీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో తగ్గిన 44 స్థానాలు

### 31 జెడ్ పీలు, 566 ఎంపీపీలు, అంతే సంఖ్యలో జెడ్ పీటీసీలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15

తాజాగా ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుచేయాలి. అయితే, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడింది. పంచాయతీ రాజ్‌శాఖ డీనోటిఫైడ్ చేసిన తర్వాత ఎంపీటీసీ స్థానాలు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటుచేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ (ఎంపీటీసీ) డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయతీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.

తగ్గిన ఒక జిల్లా పరిషత్

గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ (జెడ్.పీ.) స్థానం తగ్గిపోయింది. మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని




గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల ప్రక్రియ నుంచి ఈ జిల్లా ఔట్ అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్‌లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పీ.ఆర్. అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

తేలిన పంచాయతీలు, వార్డుల లెక్క..

రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీవల నల్గొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీలలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.

## విద్యాశాఖ కీలక నిర్ణయం.. సర్కార్ బడుల్లో మ్యూజిక్ పాఠాలు

### ఫస్ట్ ఫేజ్‌లో 270 పీఎంశ్రీ స్కూళ్ల ఎంపిక
### బడులకు చేరిన తబలా, హార్మోనియం, మృదంగం, వయోలిన్ పరికరాలు
### వచ్చేనెల ఫస్ట్ వీక్ నుంచి క్లాసులకు ఏర్పాట్లు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15

సర్కారు స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఇక నుంచి సంగీత పాఠాలు బోధించనున్నారు. దీంట్లో భాగంగా తొలివిడుతలో 270 స్కూళ్లను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆయా బడుల్లో వచ్చేనెల ఫస్ట్ వీక్ లో మ్యూజిక్ క్లాసులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) కింద 832 బడులు ఎంపికయ్యాయి. వీటిలో తొలివిడుతలో ఎంపికైన 270 స్కూళ్లలో మ్యూజిక్ క్లాసులు చెప్పించాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. దీనిలో సర్కారు స్కూళ్లతో పాటు మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకులాలు ఉన్నాయి. ప్రధానంగా తబలా, హార్మోనియం, మృదంగం, వయోలిన్ తదితర పరికరాల ద్వారా సంగీతం పాఠాలు చెప్పించనున్నారు. ఇప్పటికే ఆయా స్కూళ్లకు పరికరాలను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (టీజీటీఎస్) టెండర్ల ద్వారా వేసి స్కూళ్లకు పంపించారు. ఎంపిక చేసిన స్కూళ్లకు పీఎంశ్రీ స్కీమ్ కింద సుమారు రూ.లక్ష చొప్పున అందనున్నాయి. ఆరో తరగతి నుంచి టెన్త్, ఇంటర్ స్థాయి వరకూ ఇంట్రెస్టు ఉన్న స్టూడెంట్లకు సంగీతాన్ని నేర్పించనున్నారు. వారానికి ఒక క్లాసు చొప్పున ఆయా పరికరాలతో ట్రైనింగ్ ఇప్పించనున్నారు.

నెలాఖరు వరకూ టీచర్ల నియామకం..

సంగీత పాఠాలు చెప్పే ఒక్కో స్కూల్?కు ఒక్కో టీచర్?ను నియమించుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఒక్కో టీచర్?కు నెలకు రూ.పదివేల చొప్పున వేతనం ఇవ్వాలని భావిస్తున్నారు. అయితే, ఈ టీచర్ల ఎంపిక అధికారులకు కష్టంగా మారిపోయింది. ఒక్కొక్కరు నాలుగు పరికరాలను వాయించే వాళ్లు అరుదుగా ఉంటారు. అలాంటి వారు స్కూళ్లకు వస్తారా అనే అనుమానాలున్నాయి.




దీంతో వివిధ పరికరాలపై పట్టున్న టీచర్లను ఎంపిక చేసి.. రొటేషన్ పద్ధతిలో స్కూళ్లలో క్లాసులు చెప్పించాలని నిర్ణయించారు. ఈ నెలాఖరు వరకూ మ్యూజిక్ టీచర్లను ఎంపిక చేసి.. వచ్చేనెల మొదటి వారంలో క్లాసులు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. టీచర్ల ఎంపికకు జిల్లాల్లో ఉన్న బాలభవన్, బాలబడి సహకారం తీసుకోనున్నారు.

జిల్లాల వారీగా ఎంపికైన స్కూళ్లు..

మొత్తం 270 స్కూళ్లు ఎంపికయ్యాయి. వాటిలో ఆదిలాబాద్ 11, భద్రాద్రి కొత్తగూడెం 9, హన్మకొండలో 6, జనగామ 14, జయశంకర్ భూపాలపల్లి 2, జోగులాంబ గద్వాల 6, కామారెడ్డి 9, కరీంనగర్ 7, ఖమ్మం 7, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ 4, మహబూబాబాద్ 10, మహబూబ్ నగర్? 9, మంచిర్యాల 6, మెదక్ 13, మేడ్చల్ 7, ములుగు 3, నాగర్? కర్నూల్ 8, నల్గొండ 18, నారాయణపేట 7, నిర్మల్ 7, నిజామాబాద్ 9, పెద్దపల్లి 4, రాజన్న సిరిసిల్లా 4, రంగారెడ్డి 15, సంగారెడ్డి 13, సిద్దిపేటలో 20, సూర్యపేట 12, వికారాబాద్ 11, వనపర్తి 6, వరంగల్ 7, యాదాద్రి భువనగిరి 7 స్కూళ్లు ఎంపికయ్యాయి.

## ఎంపి మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌కు నిరాకరణ

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి : మద్యం విధానంలో అక్రమాలు జరిగాయనే కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఎంపి పివి మిథున్‌రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. పిటిషనర్ పాత్ర ఉందనేందుకు ప్రాథమిక ఆధారాలు ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వడం లేదని స్పష్టంచేసింది. దర్యాప్తు సంస్థ సమర్పించిన ఆధారాలను పరిశీలించాక మిథున్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు చెప్పారు.



## గణేష్ ఐ కేర్ మరియు ఎన్నారై ఇండో అమెరికా వారి చేత ఉచిత నేత్ర వైద్య శిబిరం



వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి జులై 15

ఈరోజు ధర్మారంలో గణేష్ ఐ కేర్ మరియు ఎన్నారై ఇండో అమెరికా వారి చేత ఉచిత నేత్ర వైద్య శిబిరం ను గోదాసి చిన్న మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దాదాపు 200 మంది ప్రజలు పాల్గొన్నారు. ఇందులో నుండి సుమారుగా 35 మందికి కంటి ఆపరేషన్ లు చేయవలసి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఇట్టి 35 మందికి హైదరాబాద్ కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి తీసుకువెళ్లి, భోజన వసతి కల్పించి మరుసటి రోజున ఉచిత రవాణా సదుపాయంతో తిరిగి తీసుకురావడం జరుగుతుందని డాక్టర్ గణేష్ తెలియజేశారు. కంటి ఆపరేషన్ చేసిన తర్వాత అవసరమయ్యే మెడిసిన్ కూడా ఫ్రీగా తామే ఇస్తామని డాక్టర్ గుండేటి గణేష్ తెలియజేశారు. డాక్టర్ భారతి గారు మాట్లాడుతూ దాదాపు 40 వేల విలువగల శాస్త్ర సికిత్స ఫ్రీగా చేస్తున్నాము ఇట్టి ఈ కార్యక్రమాన్ని రాబోయే రోజుల్లో కూడా పేద ప్రజలు ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సహాయక సిబ్బంది స్వప్న గారు పూజ గారు పాల్గొన్నారు. ఉచిత నేత్ర వైద్య శిబిరంలో వాలంటీర్లు గా పేద ప్రజలకు సహాయకారులుగా గోదాసి వీరేశం, బైకని శివ పవన్, శ్రీధర్ యాదవ్, పోల బోయిన భరత్ ముదిరాజ్, పర్ష మోహన్ గట్టికొప్పుల సునీల్ , రాజ్ కుమార్, అనిల్ యాదవ్, నాగరాజు, లింగమూర్తి, రామ్మూర్తి, రవి, గంద్రాతి క్రాంతి పటేల్,కొత్తపల్లి రాజు గారు తదితరులు వ్యవహరించారు.


## సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు ఉస్మాన్ ఖాన్‌కు జీవన సాఫల్య జాతీయ పురస్కారం



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

జూలై 20న హిందూపురంలో అవార్డు ప్రదానం. ప్రముఖ కాలమిస్టు, కవి,రచయిత, అనువాదకులు ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామ నివాసి అయిన యండి.ఉస్మాన్ ఖాన్‌కు ప్రతిష్టాత్మక గిడుగు వెంకట రామమూర్తి జీవన సాఫల్య జాతీయ సాహితీ సేవా పురస్కారం 2025 ప్రకటించారు.ఈ నెల 20వ తేదీన హిందూపురంలోని సెవెన్ స్టార్ ఫంక్షన్ హాల్ లో భారత సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల గౌడ చేతులమీదుగా ఉస్మాన్ ఖాన్ కు ఈ అవార్డును అందజేయనున్నారు. తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించుకున్న గిడుగు వెంకట రామమూర్తి స్మరణలో ప్రతీ సంవత్సరం ఈ అవార్డు అందజేస్తుంటారు. యండి.ఉస్మాన్ ఖాన్ తన రచనల ద్వారా తెలుగు,ఉర్దూ, భాషల్లో అనేక సామాజిక సమస్యలపై రచనలు చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉస్మాన్ ఖాన్ గత మూడున్నర దశాబ్దాలుగా తెలుగు, ఉర్దూ,భాషల్లో సాహిత్యరంగానికి సేవలందిస్తున్నారు. సమకాలీన సామాజిక అంశాలపై విశ్లేషణాత్మక కాలమ్స్,కవిత్వం, పత్రికా రచనలు చేశారు.ఆయన విశిష్ట సేవలను గుర్తించి లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందజేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ, సత్యసాయి రచయితల సంఘం, అఖిల భారత షహీద్ టిప్పుసుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. భారత సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాల గౌడ, ప్రముఖ గజల్ దిగ్గజం గజల్ శ్రీనివాస్, ఆచార్య రవిశంకర్ గురూజీ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మెళవాయి గోవిందరెడ్డి, విశ్వవిజ్ఞాన విద్యాపీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా, ప్రముఖ సంఘ సేవకుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ తదితరులు పాల్గొంటారు. జస్టిస్ గోపాల గౌడ చేతులమీదుగా ఉస్మాన్ ఖాన్ కు అవార్డు ప్రదానం జరగనుందని నిర్వాహకులు తెలిపారు.ఉస్మాన్ ఖాన్ ను పలువురు అభినందించారు.

## పోరు వదిలి ఊరు బాట పడుతున్నారు అజ్ఞాత నక్సల్



మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ జులై 15

దశాబ్దాల కాలంగా విప్లవ పంథాలో కొనసాగుతున్న ముఖ్య నాయకులు వనాలు వీడి జనాలతో కలిసి జీవనం సాగించేందుకు మొగ్గు చూపుతున్నారు.తాజాగా రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందు మావోయిస్టు దంపతులు లొంగిపోయేందుకు సమాయత్తం అయ్యారు. మంచిర్యాల జిల్లా కోట పల్లి మండల్ పారుపల్లికి చెందిన ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు.... ఆయన సతీమణి అరుణ దండకారణ్యంలోని బస్తర్ ఏరియాలో డివిజనల్ కమిటీ కార్యదర్శిగా పని చేస్తున్నారు..


## జిల్లాస్థాయి కామిక్ రచన పోటీల విజేతలు వీరే....



నివాస్ న్యూస్ కొత్తగూడెం

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నేడు జిల్లా విద్యా శిక్షణ కేంద్రం కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి కామిక్ రచన పోటీలలో విజేతలను ప్రకటించారు. ఈ పోటీలలో జిల్లాస్థాయి ప్రథమ బహుమతి టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. తేజస్వి,ద్వితీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నపురెడ్డిపల్లికి చెందిన మీ విశ్వతేజ్, తృతీయ బహుమతిని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపకొల్లు కు చెందిన జి నితిష్య సాధించగా కేజీబీవీ పాల్వంచ కు చెందిన టి. రూప,ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లికి చెందిన ఎస్.హర్షిత ప్రోత్సాహక బహుమతులను పొందారు. వీరికి జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాల నుండి 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే దురలవాట్లకు,దుష్ట స్నేహాలకు దూరంగా ఉండటం ద్వారా మంచి ఫలవంతమైన జీవితాన్ని పొందవచ్చని, ఎవరైనా స్నేహితులు గాని బంధువులు గాని ఇతర వ్యక్తులు గాని దురలవాట్లవైపు ప్రోత్సహిస్తున్నట్లు భావిస్తే పూర్తి నష్టం జరగకముందే వారికి కాదు అని చెప్పడం ద్వారా మన జీవితాన్ని సరిదిద్దుకోవచ్చని తెలిపారు. ఇదే అంశం ఆధారంగా విద్యార్థులు వేసిన కామిక్స్ న్యాయ నిర్ణీతలను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్కే. సైదులు, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎస్.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## కులాల కుంపటితో కుళ్లిపోతున్న నవ సమాజం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం..దేశానికి దిక్సూచి భారత రాజ్యాంగం అని ఎందరో మహానుభావులు నిత్యం చెబుతూనే ఉన్నారు వింటూనే ఉన్నారు కానీ దానిని ఎందుకు పాటించడం లేదు అర్థం కావడం లేదు....

భారత ప్రతి పౌరుడు సమాజం కోసం పాటుపడే విధంగా భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈరోజు బతికి ఉంటే సిగ్గుపడేవాడేమో అని అనిపిస్తున్నది..భారత రాజ్యాంగంలో ప్రతి కుల మత లింగ వర్ణ భేదం లేకుండా అన్ని కులాలకు అన్ని మతాలకు సర్వహక్కులు కల్పించి నేడు ఆ హక్కులను తుంగలో తొక్కుతున్న నాయకులెంధరో కదా..

సర్వ మతాలు సమాజహితం కోసం సర్వ కులాలు దేశ అభివృద్ధి కోసం పాటు పడాలి కానీ ప్రతి ఒక్కరి కులంలో స్వార్థం పెరిగిపోయి నిస్వార్థంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలలో కులాల చిచ్చుపెట్టి నిత్యం ఏదో ఒక అలజడి సృష్టించి అణగారిన కులాలపై ఇంకా దాడులు జరుగుతూనే ఉన్నాయ్ ఇక్కడ

గుర్తించవలసిన విషయం ఏంటంటే చదువుకున్న ప్రతి ఒక్కడు సమాజం కి ఉపయోగపడాలి కానీ వారి కులాలకు మాత్రమే ఉపయోగపడ విధంగా తయారవుతున్నారు.. చదువు రాని వారు చదువు వచ్చిన వారు సైతం అదే చేస్తున్నారు

సమాజంలో అన్ని కులాలు అన్ని మతాలు ఒక్కటేనని మనం చెప్పే నీతి మాటలు ఎక్కడ పోతున్నాయి ఎవడు వింటున్నాడు..

ప్రతినిత్యం ప్రతి ఒక్కడు కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తూ బతుకుతున్నారు ఇది భారత రాజ్యాంగం చెప్పిన విధానమా...

ఈ దేశంలో చదువుతో పాటు సంస్కారం నేర్పిన చరిత్ర కలిగిన భారతదేశానికి కుల రక్కసి పై నీలి నీడలు తొలగి విశాలమైన హృదయంతో కులాలను మతాలను దూరం పెట్టి అందరం సమానమని బతకాలి మంచి ఆలోచనతో ముందుకు సాగుదాం

## దశ దిన కార్యక్రమానికి హాజరై పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ఏ టురీ నాగారం మండలం నివాస్ న్యూస్ జూలై 15

ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు ఏటూరునాగారం మండల కేంద్రనీకి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ములుగు సీనియర్ నాయకులు ఎండి. వలీ బాబా తండ్రి జమాల్ ఖాన్ మృతి చెందడం జరిగింది కుటుంబసభ్యులను పరమర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారి కుటుంబసభ్యులకి మనోధైర్తం కల్పించిన బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## మహాత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్సియల్ బాలుర స్కూల్, జూనియర్ కాలేజీలని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్....







మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జులై, 15 నివాస్ న్యూస్ ప్రతినిధి:- విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అన్నారు మంగళవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి లోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్సీయల్ బాలుర స్కూల్, జూనియర్ కాలేజీలని సందర్శించి నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు యూనిఫామ్స్ ,నోట్ బుక్స్ అందరికీ వచ్చాయా, భోజనం బాగుంటుందా, చదువు ఎలా ఉంది అని విద్యార్థులతో ముచ్చటించారు, సబ్జెక్టులన్నీ అర్థమవుతున్నాయా, ఎవరెవరికి ఏ సబ్జెక్టు లు కష్టంగా ఉన్నాయా అలాగే ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధ్యార్దులు వాటర్ ట్యాంక్ మరమ్మతుల వలన నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని, డోర్స్, ఫ్యాన్స్, భోజనం వంటి సమస్యలతో ఇబ్బందులు వస్తున్నాయని విద్యార్దులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి ట్యాంకును వెంటనే మరమ్మతులు చేపట్టాలని, భోజనం, టిఫిన్స్, తయారుచేసే సామాగ్రిని కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, డోర్లు, ఫ్యాన్లు తక్షణమే రిపేర్లు చేయించి వాడకంలో తీసుకోవాలని ఆదేశించారు. అలానే ప్రభుత్వము నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్దులను భోజనం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు కష్టంగా ఉన్న సబ్జెక్టుల మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలని తెలిపారు, అలాగే క్రీడలు కూడా నిర్వహించాలని ఆయన సూచించారు. వంటగదిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రంగా పెట్టాలని దోమలు, ఈగలు రాకుండా శానిటేషన్ పక్కగా ఉండాలని. బియ్యం, కూరగాయలను బాగా కడగాలని..వంట తీరు పరిశుభ్రంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాదగిరి రెడ్డి, హెడ్ మాస్టర్ , తదితరులు పాల్గొన్నారు....

## ఐకార్ బయాలజిక్స్ (ఇచోర్ బయాలజీక్స్) కొత్త యూనిట్ కి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం...







మేడ్చల్ మల్కాజిగిల్ జిల్లా జులై, 15 నివాస్ న్యూస్ ప్రతినిధి:- జీనోమ్ వ్యాలీలో ఉన్న (ఇచోర్ బయాలజీక్స్) బయోటెక్నాలజీ సంస్థ, ప్రాణాలను మెరుగుపరిచే, రక్షించే ప్లాస్మా-ఉత్పన్న చికిత్సలను తయారు చేయడానికి అభివృద్ధి పరచడానికి ఇచోర్ పునాది వేసిందని తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి అన్నారు. శామీర్పేట జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయాలజిక్స్ (ఇచోర్ బయాలజీక్స్) కొత్త యూనిట్ కి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి హాజరైనారు. శామీర్పేట జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయాలజిక్స్ (ఇచోర్ బయాలజీక్స్) కొత్త యూనిట్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుంటుందని, దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్ లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయన్నారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలది ,ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయన్నారు. మా ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని, నూతన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తుందని, వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తుందన్నారు . రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుంది మేం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని తెలిపారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని, రాబోయే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ముందుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డిలు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.....

## దద్దరిల్లిన మహబూబాబాద్ కలెక్టరేట్






మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 15

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్ద దించుతాం ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ ఎస్ఎఫ్ఐ నేతలు పోలీసుల మధ్య తోపులాట ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, కొలిపాక వీరేందర్, పెద్దపులి బాసు, ఉదయ్, పవన్, మహేష్ ,వరుణ్ ,వంశీ ,యాకన్న తదితరులు పాల్గొన్నారు

## షోకాజులకు భయపడేది లేదు

గుంటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులపై గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ బెదిరింపులకు పాల్పడుతున్నారని ది గుంటూరు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ముత్యాలరావు అన్నారు. మంగళవారం మూడో రోజుకు చేరుకున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె ఉధృతంగా సాగుతోంది. తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ వద్ద సమ్మె శిబిరంలో ముత్యాలరావు మాట్లాడుతూ ఆరేళ్లుగా వేతనాలు పెంచకపోవటంతో కడుపు కాలి సమ్మె చేస్తున్న కార్మికులకు జిఎంసి కమిషనర్, అధికారులు షోకాజు నోటీసులు ఇస్తామంటూ బెదిరిస్తున్నారని విమర్శించారు. అధికారుల బెదిరింపులకు ఎవ్వరూ భయపడేది లేదన్నారు. సమస్యలపై స్పష్టమైన, రాతపూర్వక హామీ వచ్చే వరకూ సమ్మె కొనసాగుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు కోరుకుంటే ప్రభుత్వానికి సమస్యలు సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్ ఎదుట మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు మరియు డి సి ఎం ల లొంగుబాటు

**రామగుండం నివాస్ న్యూస్ జూలై 15**

నాలుగు దశాబ్దాలపాటు సిపిఐ మావోయిస్టు లో పనిచేసి లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నాయకులు ఆత్రం లచ్చన్న, ఎస్ సి ఎం మరియు చౌదరి ఆంకుభాయి, డి సి ఎం

అజ్ఞాతం లో ఉన్న అదిలాబాద్ మరియు కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం.

లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తాం.

ఈ రోజు అనగా, 15.07.2025 తేదీన నిషేదిత CPI మావోయిస్టు పార్టీకి చెందిన ఇరువురు సీనియర్ అజ్ఞాత నాయకులు రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు మరియు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో లొంగిపోయారు.

లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు:

1ఆత్రం లచ్చన్న ఏ గోపన్న ఏ రాజప్ప S/o భీమయ్య, వయస్సు : 65 సం.లు, కులం : ఎస్ టి (మన్నె), n/o పారపెల్లి గ్రామం,కోటపల్లి మండలం, మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం. రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్ సి ఎం) / ఇంచార్జీ డివిజన్ టెక్నికల్ టీం, నార్త్ బస్తర్ డివిసి ఛత్తీస్గఢ్. ఇతను 1983 సంవత్సరంలో సిటీ ఐ(ఎం.ఎల్) PW లో దళ సభ్యుని చేరి దళం లో పనిచేశాడు. 1988 సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతి పొంది సిర్పూర్ దళానికి డిప్యూటీ కమాండర్ గా పనిచేశాడు. 1989 సంవత్సరంలో చౌదరి ఆంకుభాయి ఏ అనితక్క ని వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పార్టీ అతడిని 1995 వ సంవత్సరంలో టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ చేసి పట్టణ ప్రాంతానికి పార్టీ పని నిమిత్తం పంపించారు. 2002 సంవత్సరంలో డి సి ఎం గా పదోన్నతి పొంది తిరిగి డీకే ఎస్ జెడ్ సి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యాడు. 2007 సంవత్సరంలో పార్టీ అతడిని నార్త్ బస్తర్ డివిసి టెక్నికల్ డిపార్ట్మెంట్ కి ఇంచార్జ్ గా నియమించింది. 2023 సంవత్సరంలో ఇతనికి డీకే జెడ్ సి ఎం గా పదోన్నతి లభించింది. లొంగిపోయేంతవరకు లచ్చన్న అక్కడే పనిచేస్తున్నాడు. ఆత్రం లచ్చన్న పై తెలంగాణ లోని వివిధ జిల్లాలలో 35 కేసులు నమోదచేబడ్డాయి.

2. చౌదరి ఆంకుభాయి ఏ అనితక్క ఏ లక్ష్మి, w /o ఆత్రం లచ్చన్న ఏ గోపన్న, వయస్సు: 55 సంవత్సరాలు, కులం : బిసి (ఆరే) ,n/o ఆగరగుడా గ్రామం, బెజ్జూర్ మండలం, కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. , డి సి ఎండివిజన్ టెక్నికల్ టీం, నార్త్ బస్తర్ డి వి సి ఛత్తీస్గఢ్.

అనితక్క 1988 వ సంవత్సరంలో తన అన్న చౌదరి చిన్నన్న ప్రోత్సాహంతో సిపిఐ (ML) PW లో దళ సభ్యురాలిగా చేరి సిర్పూర్ దళం లో పనిచేసింది. అలా సిర్పూర్ దళంలో పనిచేస్తుండగా సిర్పూర్ దళం డిప్యూటీ కమాండర్ గా పనిచేస్తున్న ఆత్రం లచ్చన్నని వివాహం చేసుకుంది. 1995 వరకు సిర్పూర్ దళంలోనే పనిచేసి 1995 లో తన భర్తతో పాటు పట్టణ ప్రాంతానికి బదిలీ అయింది.

2002 సంవత్సరంలో ఏ సీఎం గా పదోన్నతి పొంది తిరిగి డీకే ఎస్ జెడ్ సి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ కి తన భర్త తోపాటుగా బదిలీ అయ్యింది. 2007 సంవత్సరంలో అనితక్క నార్త్ బస్తర్ డి వి సి టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యింది. లొంగిపోయేంతవరకు నార్త్ బస్తర్ డివిసి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ లో డి సి ఎం పనిచేస్తుంది. చౌదరి ఆంకుభాయి పై కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లో 14 కేసులు నమోదచేబడ్డాయి.



మీ ఊరికి రండి! మావోయిస్టులకు పోలీస్ వారి ఆహ్వానం!!

రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన స్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుంది. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నివిధాల తోడ్పాటును అందిస్తుంది. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని హామీ ఇస్తున్నాం. ప్రజా సంఘాల ముసుగులో – దందాలు కొంతమంది వ్యక్తులు ప్రజా సంఘాల ముసుగులో శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుంది. వారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. యువత మరియు ప్రజలు ఇటువంటి వారికి దూరంగా ఉండాలి.

మావోయిస్టులకు నేటి యువత దూరం

ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారు. మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయింది. చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదు.

కాలం చెల్లిన సిద్ధాంతం మావోయిజం

నేటి ప్రపంచంలో మావోయిజం కాలం చెల్లిన సిద్ధాంతంగా మిగిలిపోయినది. హింసను ప్రేరేపించే సిద్ధాంతాన్ని ప్రజలు తిరస్కరించారు. ప్రపంచంలోని అనేక దేశాలలో ఈ మావోయిజం కనుమరుగైపోయింది.

పోరు వద్దు – ఊరు ముద్దు

ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి జనజీవన స్రవంతిలో కలవండి

ఈ పత్రిక సమావేశంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, కోటపల్లి ఎస్సై రాజేందర్, నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్, సిబ్బంది పాల్గొన్నారు

# గత 18 ఏండ్లలో జరగని అభివృద్ధి.. 18 నెలల్లో చేసి చూపించిన ఘనత మంత్రి వాకిటి శ్రీహరి

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతలతో.. ఉట్కూరు ప్రాంతానికి సాగునీరు అందిస్తాం నియోజకవర్గ వ్యాప్తంగా 80 శాతం పైగా చెరువులకు జలకళ ప్రెస్ మీట్ లో మాట్లాడిన కాంగ్రెస్ నేతలు మక్తల్ నియోజకవర్గం గత పదేళ్లుగా అభివృద్ధిలో వెనకకు నెట్టేయబడిందని, కాస్తో కోస్తో అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పార్టీతోనే అని మక్తల్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా రాజీవ్ బీమా లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా సంగంబండ, బూత్పూర్ ప్రాజెక్ట్ ప్రాజెక్టులు ఏర్పడ్డాయని, ముమ్మాటికి సంగంబండ, భూత్పూర్ ప్రాజెక్ట్ ల క్రెడిట్ కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకంతోనే నేడు మక్తల్ నియోజకవర్గం లో లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెల్చి చెప్పారు. మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో నేడు రెండు నెలల ముందుగానే బీమా ఎత్తిపోతల మోటార్లు ప్రారంభించి రిజర్వాయర్లను నింపుకుంటున్నామని, ఇప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 80 శాతం చెరువులు నిండిపోయి నీటితో కళకళలాడుతున్నాయని అన్నారు. గత 18 ఏళ్లుగా సంగం బండ బండరాయిని పగలగొట్ట లేకపోయిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దని, ఎమ్మెల్యే అయినా కేవలం 18 రోజుల్లోనే దాదాపు 12 కోట్ల రూపాయలు సంగంబండ నిర్వాసితులకు చెల్లించి, సంగంబండ బండరాయిని పగలగొట్టి మక్తల్ మాగనూరు మండలాల్లోని 20కి పైగా గ్రామాలకు సాగునీరు అందించిన




ఘనత మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిదని కొనియాడారు. గత 60 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారని, రాష్ట్రంలో కనిపిస్తున్న మెజారిటీ ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టినవేనని, భూమిపై నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు భారతదేశం ఘనత సాధించింది అంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్న విషయాన్ని తెలుసుకోవాలని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేటప్పుడు మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని, పదేళ్లుగా అడ్డంగా దోచుకుని లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. గొర్రెల పంపిణీ పథకంలో గత ప్రభుత్వ హయాంలో దాదాపు 700 కోట్ల అవినీతి జరిగిందని, అదే విషయాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రస్తావిస్తే దానిపై లేనిపోనివి ప్రచారం చేశారని అన్నారు. కేవలం 18 నెలల కాలంలోనే అభివృద్ధిని పరుగులు పెట్టించిన ఘనత డాక్టర్ వాకిటి శ్రీహరిదేనని, సంగంబండ బండరాయి పగలగొట్టడంతో పాటు, డిగ్రీ కాలేజీ ఏర్పాటు, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, 150 పడకల ఆసుపత్రి పనులు జోరుగా సాగుతున్నాయని, దాదాపు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేయించుకున్నామని అన్నారు. గత 18 ఏళ్లుగా నియోజవర్గంలోని పలు గ్రామాలకు రహదారుల సైతం ఏర్పాటు చేయలేదని, మంత్రి వాకిటి శ్రీహరి వచ్చిన తర్వాత అచ్చంపేట, గురుజాల్, లాంటి అనేక గ్రామాలకు బీటీ రోడ్ పనులు ప్రారంభించుకున్న సంగతిని గుర్తు చేశారు. మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతలతో ఉట్కూరు ప్రాంతంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తామని, ఎవరు అడ్డుపడినా ఆగేది లేదన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనే మక్తల్ తాలూకా ఉండేదని, అప్పటి మక్తల్ తాలూకాలో ప్రస్తుతం ఉన్న మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలు ఉన్నాయని, పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం.. దాదాపుగా గతంలో ఉన్న మక్తల్ తాలూకాకు సంబంధించినదే అన్న విషయాన్ని గుర్తు చేశారు. మక్తల్ పట్టణ శివారులో ఉన్న 20 ఎకరాలు సాగు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే... ఏ నీటితో సాగు చేస్తున్నారో తెల్వదా అని ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో సహకరిస్తే స్వాగతిస్తామని, అడ్డుపడితే సహించేది లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, కాంగ్రెస్ మండలాధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, గోలపల్లి నారాయణ, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, శాలం, నాయకులు మందుల నరేందర్, కట్టా వేంకటేశ్, వల్లంపల్లి లక్ష్మణ్, అబ్దుల్ రెహమాన్, కావలి రాజేందర్, ఓబులేష్, శంషుద్దీన్, వాకిటి శ్యామ్, పంచలింగాల నగేష్, వాకిటి హనుమంతు, రహీం పటేల్, అఫ్రోజ్, నిరంజన్ గౌడ్, బ్యాగరి సురేష్, దండు ఆనంద్, దండు రాము, తదితరులు పాల్గొన్నారు.

# తోట్లవల్లూరులో ఆగని ఇసుక తవ్వకాలు

**రోయ్యూరు, ఉయ్యూరు,లో భారీ మైనింగ్**

**చేతులెత్తేసిన తహసీల్దార్**

**మైనింగ్ కామనే అంటూన్న తోట్లవల్లూరు ఎస్సై..**

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..**

**కూటమి ప్రభుత్వా ఆశయాలకు తూట్లు**

**చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 15**

దూసుకుపోతున్న లారీలు అర్ధరాత్రులు తవ్వకాలు కృష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశాల బేఖాతర్ ప్రస్తుత సమయంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదని నిషేధితమైన ఆజ్ఞలు అయినా పట్టించుకోని మైనింగ్ డాన్ సురేష్ నా వెనక రాజకీయ బలం ఉంది మంత్రుల అండ ఉంది... నేను అడ్డగోలుగా




ఇసుక తవ్వకాలుచేపడతా ఇది డాన్ సురేష్ వ్యవహారం. పూర్తి వివరాలు కోస్తా ప్రభలో చూడండి

# డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్. సభ్యత్వ నమోదు ప్రచారానికి ఉపాధ్యాయులు అపూర్వ స్పందన.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

గ్రామీణ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలని కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి. సింగిల్ టీచర్ వ్యవస్థను రద్దు చేయాలి.మక్తల్ మండలంలోని భగవాన్ పల్లి, చిన్న గోపులాపూర్ కొత్తపారేవుల,పాత పారేవుల,దాదాన్ పల్లి,ముస్లయ్ పల్లి,అంకెన్ పల్లి,కొండదొడ్డి,సింగిల్ టీచర్ ఉన్నందున, ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులను వెంటనే ఇవ్వాలిలి 317 జీవో బాధితుల మానసిక క్షోభను ప్రభుత్వ0 పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలి.సమస్యను సమూలంగా పరిష్కరించాలి.

పెండింగ్లో ఉన్న డి ఏ లను, పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి.

–ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను, సైన్స్ ల్యాబ్స్ ను పరిపుష్టం చేయాలి.

–నూతనంగా ప్రభుత్వం ప్రకటించిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

–అనుగొండ హై స్కూల్ లో, తరగతి గదుల కొరతను వెంటనే పరిష్కరించాలి.నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలి.

పెండింగ్లో ఉన్న అన్ని డి ఏ లను, ప్రకటించాలి. నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలి.

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండు బడ్జెట్లోనూ 7.5 శాతం మాత్రమే నిధులను ప్రకటించింది. తన ఎన్నికల హామీల్లో మాత్రం 15% నిధులను ఇస్తామని ప్రకటించి0ది.15% నిధులను అనే మాటను వెంటనే ఆచరణలోకి తీసుకురావాలని విద్యారంగానికి సరిపడా నిధులను సమకూర్చి పాఠశాల విద్యను పరిపుష్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

అంతేకాకుండా గ్రామాల్లో నెలకొన్న చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నది.మౌలిక సదుపాయాల కొరత ఉన్నది. తరగతి గదులు, టాయిలెట్స్ కొరత,వంటి సమస్యలతో కునా రిల్లుతున్నాయి వీటన్నిటిని ప్రభుత్వం వెంటనే పరిగణలోకి తీసుకుని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని, విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలను



బలోపేతం చేస్తూనే, దానికి సమాంతరంగానే ప్రైవేట్ పాఠశాలలపై కూడా నియంత్రణను విధించాలి. మక్తల్ మండలంలోని భగవాన్ పల్లి, చిన్న గోపులాపూర్ కొత్తపారేవుల,పాత పారేవుల,దాదాన్ వల్లి,ముస్లయ్ వల్లి,అంకెన్ పల్లి,కొండదొడ్డి,పంచదేవ్ పాడ్ వంటి గ్రామాల బడుల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడే ఉపాధ్యాయులను ఇవ్వాలి.

యుపిఎస్ ముస్లయ్ పల్లి లో ,పోస్టుల సంఖ్యను పెంచాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాన్ని బలోపేతం చేయాలి. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్సు ల్యాబ్స్ ను కూడా తప్పనిసరిగా పాఠశాల ఏర్పాటు చేయాలి, 317 జీవో బారిన పడి, మానసిక క్షోబను అనుభవిస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి,

ఆ సమస్యను సమూలంగా పరిష్కరించాలి. ఉపాధ్యాయుల బదిలీలను పదోన్నతులకు కూడా వెంటనే షెడ్యూల్ ప్రకటించి నిర్వహించాలని.విద్యారంగంలో నెలకొన్న సమస్యలన్నిటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని

డీటీఎఫ్ గా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

ఈ సభ్యత్వ నమోదు ప్రచారంలో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర. జిల్లా అధ్యక్షురాలు హైమావతి. రాష్ట్ర కౌన్సిలర్ పరంధాములు, సీనియర్ నాయకులు వై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# చందు రాథోడ్ కాల్చి చంపిన దుండగులు





**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

హైదరాబాద్లో పట్టపగలే సీపీఐ రాష్ట్ర నాయకుడు చందు రాథోడ్ను కాల్చి చంపిన దుండగులు మలక్పేట శాలివాహన నగర్ పార్క్ వద్ద మార్నింగ్ వాక్కి వెళ్లిన చందు రాథోడ్ను కారం చల్లి కాల్చి చంపిన దుండగులు ఉదయం 7.30 గంటల సమయంలో తెల్లటి స్విఫ్ట్ కారులో వచ్చి హత్య చేసిన నలుగురు దుండగులు పట్టపగలే నగరం నడిబొడ్డున హత్య జరగడంతో భయాందోళనలో నగర వాసులు

# బెజ్జూర్ నుండి సోమిని వరకు ప్రధానరహదారికి మరమ్మతులు చేయకుండా ఓట్లు అడగడానికి వస్తే మాఊర్లలో తిరగనివ్వం

## సోమినీ మరియు చుట్టుపక్కల ఉన్న 12 ఊర్ల నాయకుల మా

**బెజ్జూర్ మండలం నివాస్ న్యూస్ జూలై 15**

బెజ్జూర్ మండలంలోని సోమిని మరియు తదితర 12 గ్రామాల ముఖ్యనాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు. ఈ సమావేశంలో వర్షాకాలం వస్తే ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులకు గురివుతున్నారని అత్యవసర సమయంలో కూడా మండల కేంద్రానికి వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పోతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే కుష్నపల్లి గ్రామం నుంచి సోమిని వరకు ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా గుంతలమయమై వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.అయితే ఈ రోడ్డు విషయమై అనేక సార్లు స్థానిక ఎమ్మెల్యే,మరియు అధికారులకు విన్నవించినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సమస్యను మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దృష్టికి తీసుకువెళ్లగా ఈ సమస్య పై స్పందించి వెంటనే వారం రోజుల్లో రోడ్డు మరమ్మతులు చేయిస్తానని చరవాణి ద్వారా గ్రామస్థులకు తెలిపారు.. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ కోనేరు కొనప్ప ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని అలాగే కోనేరు సైన్యం ఎల్లపుడు మా గ్రామాలకు మాకు అండగా ఉందని కోనేరు కోనప్ప కి మరియు కోనేరు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సోమిని, సుస్మీర్, మొగవెల్లి



సర్పంచులు మాజీ సర్పంచులు ,ఎంపీటీసీ లు ఆత్రం సాయి, లంగారి శ్రీనివాస్ నాయకులు ఎలాది చెంద్రశేఖర్, ఆలం అనిల్, నైతం సత్తయ్య, దందేరా ఇస్తారి, దుర్గం శంకర్, నైతం రాజు, కొడప మల్లాజీ, ఎం. డి. అమీరొద్దీన్, ఎర్మ రామన్న రైతులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఆషాడమాస బోనాల సందర్భంగా పవన్ ఎస్. ఆర్ మల్లికార్జున్ సానిటేషన్ సిబ్బందితో పర్యటించారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

జూలై 15 మంగళవారంరోజు మన రామచంద్రపురం డివిజన్లో ఉన్న ఓల్డ్ రామచంద్రపురం,అంబేద్కర్ కాలనీ,శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఈనెల 20-07-2025(అదివారం) నాడు జరగనున్న ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా స్థానిక ఓల్డ్ రామచంద్రపురం గ్రామ పెద్దలు, నాయకులతో కలిసి జిహెచ్ఎంసి ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ పవన్,ఎస్ఆర్పి మల్లికార్జున్ మరియు సానిటేషన్ సిబ్బందితో పర్యటించి, బోనాలు జరుగు ప్రదేశాలలో శుభ్రం చేసి,లైటింగ్,గుడి చుట్టూ గుంతలలో డస్ట్,దోమల నివారణలు స్ప్రేయింగ్,కరెంటు సమస్యలు లేకుండా చూడాలి అని అధికారులకు ఆదేశించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం



కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే గ్రామంలో ఉన్న మరో 8 ఆలయాల వద్ద ఉన్న పై తెలిపిన ప్రకారం అన్ని పనులు చెయ్యాలి అని కార్పొరేటర్ తెలిపారు.వారితో నవీన్ గౌడ్,చిగురు శ్రీను,రాములు యాదవ్,కిరణ్ గౌడ్,అప్పల భాస్కర్,రవి గౌడ్,అప్పల సత్తి,సంతోష్ గౌడ్,మహిపాల్ గౌడ్,కురుమ శ్రీను,కుమ్మరి మనయ్య,చంద్ తదితరులు.

## పల్నాడు జిల్లాలో రైళ్లలో తిరుగుతున్న నకిలీ టి టి ఈ పట్టివే



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 15**

మచిలీపట్నం నుండి ధర్మవరం వెళుతున్న ఎక్స్ప్రెస్ రైల్లో జనరల్ బోగీల్లో తనిఖీలు నిర్వహిస్తున్న నకిలీ టీటీఈ అదే రైల్లో తనికీలు నిర్వహిస్తున్న గుంటూరుకి చెందిన అసలు టిటీఈ జాన్ వెస్లీకి తారసపడ్డ నకిలీ టీటీఈ టీటీఈగా గుర్తింపు కార్డు చూపాలని నకిలీ టీటీఈని ప్రశ్నించిన జాన్ వెస్లీ విధుల్లో ఉన్న జాన్ వెస్లీతో వాదనకు దిగిన నకిలీ టీటీఈ రైలు నరసరావుపేటకి రాగానే దూకి పరారైయ్యేందుకు ప్రయత్నం నరసరావుపేటలో నకిలీ టీటీఈని అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రస్తుతం నరసరావుపేట రైల్వే పోలీసుల అదుపులో ఉన్న నకిలీ టీటీఈ కొన్ని రోజులుగా టీటీఈగా చెలామణి అవుతూ రైళ్లలో తిరుగుతున్న నిందితుడు అవినాష్ కృష్ణ గుప్తా అనే వ్యక్తి నకిలీ టీటీఈగా అవతారం ఎత్తాడని నిర్ధారణకు వచ్చిన రైల్వే పోలీసులు అవినాష్ కృష్ణ గుప్తా గతంలో బిలాస్ పూర్ పరిధిలో రైల్వే గార్డుగా పనిచేసి ప్రమాదం బారిన పడటంతో ఉద్యోగం నుండి రిటైర్డ్ అయ్యాడని గుర్తింపు.

## కొండమీది రాజన్ బాబు పరామర్శించిన బొమ్మగాని సతీష్ గౌడ్ ఐజేయు వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ నీలగిరి



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 15**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గలోని 40 వ డివిజన్ ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన కన్నతల్లి ఫౌండేషన్ మరియు కన్నతల్లి వృద్ధాశ్రయమం చైర్మన్ కొండమీది రాజన్ బాబు వారి తల్లి కొండమీది అనంతమ్మ గురువారం మరణించిన వార్త తెలుసుకొని వారి నివాస గృహానికి సోమవారం సాయంత్రం చేరుకొని వారిని పరామర్శించారు కన్నతల్లి ఫౌండేషన్ /వృధాశ్రమ అధ్యక్షులుబ్, సామాజిక వేత్త న్యూస్ తెలంగాణ వరంగల్ జిల్లా విలేకరి కొండమిది రాజన్ బాబు మాతృ వియోగం సందర్బంగా ప్రగాఢ సానుభూతి తెలియజేసీ, మనోధైర్యం కల్పించారు బొమ్మగాని సతీష్ గౌడ్ ఐజేయు వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ నీలగిరి వార్త డైలీ బ్యూరో ఇంచార్జ్

## కార్యకర్తల కుటుంబాలకు అండగా పిల్లుట్ల రఘు



**హుజూర్నగర్ నివాస్ న్యూస్ జూలై 15**

అనారోగ్యంతో మరణించిన షేక్ రసూల్ కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం

హుజూర్నగర్ లోనీ అనారోగ్యంతో ఈరోజు మరణించినటువంటి కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేసిన రఘు. రఘు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న సమస్య వచ్చిన వెంటనే ఆస్పత్రికి వెళ్లి చూయించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘు తో పాటు యువత తదితరులు పాల్గొన్నారు

## సీఎం ఆదేశాలు కేంద్రానికి సీఎస్ ఘాటు లేఖ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

ఢిల్లీలో ఏర్పాటు చేసిన రాష్ట్రాల మధ్య జల వివాదాల సమావేశంలో బనకచర్ల అంశాన్ని ఎజెండాలో చేర్చడంపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని సీఎం రేవంత్ రెడ్డి సీఎస్ రామకృష్ణారావుకు సూచించారు. దీంతో ఆయన లేఖలో గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఉన్న అభ్యంతరాలు అన్నింటినీ ప్రస్తావించారు. కృష్ణాపై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలను జత చేస్తూ.. లేఖ పంపారు.

## నేడు చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారికి బంగారు బోనం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

అమ్మవార్లకు బంగారు బోనాల సమర్పణలో భాగంగా నేడు చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి బంగారు బోనం, పట్టు వస్త్రాలు, వడిబియ్యం సమర్పించనున్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో ఏడుగురు అమ్మవార్లకు బంగారు బోనాలను సమర్పిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి బోనాన్ని గత నెల 26న గోల్కొండ జగదాంబ అమ్మవారికి సమర్పించారు.


## దేశంలో పెరిగిపోతున్న పెళ్లికాని వారి సంఖ్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

దేశంలో పెళ్లికాని యువత సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉన్నత విద్య, ఉద్యోగాలు, వ్యక్తిగత నిర్ణయాలు వంటి కారణాల వల్ల వివాహాలు ఆలస్యమవుతున్నాయి. యుక్త వయసు జనాభాలో 51.1 శాతం మంది పెళ్లి చేసుకోలేదని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో పురుషులు 56.3 శాతం, మహిళలు 45.7 శాతంగా ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణలో 47.5 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 43.7 శాతం పెళ్లికాని వారు ఉన్నారని జనాభా లెక్కల విభాగం వెల్లడించింది.

## ఏపీలో ఫారెస్ట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్!



**అమరావతి నివాస్ న్యూస్ జులై 15**

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిషికేషన్ విడుదల చేసింది. మొత్తం 691 పోస్టులు ఉండగా,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ నెల 16 బుధవారం నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఆగస్టు 5వ తేదీతో దరఖాస్తుకు చేసు కునే గడువు ముగుస్తుంది. నోటిఫికేషన్‌కు సంబంధిం చిన పూర్తి వివరాలు https://psc.ap.gov.in వెబ్‌సైట్‌లో చూడొచ్చు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులు –256 పే స్కేల్ – 25,220 – 80,910.అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులు435 పే స్కేల్ .23,120 – 74,770

## 16వ దివిజన్ మున్సిపల్ సిబ్బందికి సీజనల్ కిట్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్



**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి జులై 15**

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి 16వ డివిజన్ లోని పరిశుద్య పనులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బందికి స్థానిక 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్‌లి సీజనల్ మరియు హెల్త్ కిట్స్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతం డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచేందుకు ఎంతగానో శ్రమిస్తున్న సిబ్బంది అనారోగ్య ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు కార్పొరేషన్ హెల్త్ కిట్ అందించడం ద్వారా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు, అదే విధంగా వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ కిట్ అందించడం జరిగింది.

## ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో ఏన్కూర్ కమ్మవారి కళ్యాణ మండపం నందు స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమావేశ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ జూలై 15**





ఖమ్మం జిల్లాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమావేశాలు నిర్వహించటం జరిగింది ఈరోజు ఏన్కూర్ మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర అధ్యక్షతన నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు

ఈ సందర్భంగ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలుపొందడానికి మా యొక్క కార్యకర్తలు నాయకులు ఖచ్చితంగా శ్రమించి గెలిపిస్తారని సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల వారికి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను అదేవిధంగా రేపు స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని ఉరుకులు పెట్టిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పదాలను నడిపిస్తున్నారు అదేవిధంగా వైరా నియోజకవర్గంలో స్థానిక మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంగా ఉండి మేమంతా ఈ జిల్లాలోని ముఖ్యంగా నా నియోజకవర్గంలోని అత్యధిక స్థానాలు గెలిపించి రాష్ట్ర ప్రభుత్వానికి కానుకగా ఇస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారికి ఆధ్వర్యంలో తెలియజేస్తున్న ఆ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్ని అందిస్తూ మహిళల ప్రయాణం కొరకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు ఆత్మీయ భరోసా, రాజీవ్ యువ వికాసం పథకం, ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ గత ప్రభుత్వాలు మాయమాటలు చెప్పి రాష్ట్రాన్ని విధ్వంస ఖండాగా మార్చినారని మళ్లీ కల్లపల్లి మాటలు చెప్పి ప్రజలను ఏమార్చాలని చూస్తున్నారు ఎవరు కూడా గత బి ఆర్ ఎస్ నాయకుల మాటలు వినకూడదని ప్రజలకు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల ప్రసాద్, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, వెజెండ్ల సాయి, కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు టి పిసిసి మెంబర్ వడ్డే నారాయణరావు, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మేడా ధర్మారావు, కొప్పుల ప్రభావతి రెడ్డి, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, యాంగ్రాతి సాయి, పంతగాని నరేష్, తాళ్లూరి నవీన్, ప్రతి గ్రామం నుంచి విచ్చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు...

## సమస్యలను పరిష్కరించే వరకూ సమ్మె

**నివాస్ న్యూస్ ప్రతినిధి**





నరసరావుపేట : సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజినీరింగ్ చేపట్టిన సమ్మె మంగళవారం మూడో రోజుకు చేరింది. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సమ్మె శిబిరాన్ని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజరు కుమార్ సందర్శించి సంఘీభావంగా మాట్లాడారు. ప్రభుత్వం దిగివచ్చేంత వరకూ ఉద్యమించాలని, తామూ అండగా ఉంటామని చెప్పారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులంతా ఎమ్మెల్యే అరవిందబాబును కలిసి వినతి పత్రం అందచేశారు. పిడిఎం నాయకులు ఎన్.రామారావు, బిసి సంఘం నాయకులు బి.శ్రీను, సంగమేశ్వరరావు, సల్మాన్, వీరకుమార్, జీవరత్నం మద్దతుగా పాల్గొన్నారు.

పిడుగురాళ్ల : కార్మికులు పట్టణంలో సమ్మె శిబిరము వద్ద వంటావార్పు చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడ్రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో చలనం రాలేదన్నారు. పైగా నిర్బంధాన్ని ప్రయోగిస్తోందని, షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారని విమర్శించారు. ఇదిలా ఉండగా సమ్మె శిబిరాన్ని వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు, పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చింతలపూడి అశోక్ బాబు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు అండగా ఉంటామన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. కార్మికులు వెంకయ్య, సారధి, మధుబాబు, వి.శ్రీనివాస రావు, జి.పవన్ కుమార్, నాగుర్, హుస్సేన్, జి.విజరు కుమార్, సాగర్, శ్రీనాథ్, ఎ.శ్రీనివాసరావు, రమేష్, సురేష్, సుభాని, కె.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రత్నబాబు, కె.తిరుపతిరావు, బాలస్వామి, వి.ప్రతాప్ పాల్గొన్నారు.

సత్తెనపల్లి : స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులు అర్ధనగ ప్రదర్శన చేశారు. సిఐటియు పట్టణ కన్వీనర్ జె.రాజ్‌కుమార్ మాట్లాడారు. కనీస వేతనం, ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు.

## మంత్రి కార్యాలయం కార్మిక మరియు మైనింగ్ శాఖ శామీర్‌పేట్‌లో ఐకార్ బయాలజిక్స్ పరిశ్రమకు భూమిపూజ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు**





**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

మంగళ రోజు హైదరాబాద్ శామీర్‌పేట్‌లో నూతనఐకార్ బయాలజిక్స్ పరిశ్ర నిర్మాణానికితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగాకార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యంగా జీవశాస్త్ర రంగంలో పెట్టుబడులు, పరిశోధన, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు సీఎం దూరదృష్టి ప్రశంసనీయం. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. శాస్త్రీయ పరిశోధనల విషయంలో తెలంగాణ రాష్ట్రం కీలక హబ్‌గా మారుతుంది అని పేర్కొన్నారు. ఈ పరిశ్రమ విజయవంతం కావడానికి ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందనీ ఇది తెలంగాణను బయోటెక్నాలజీ రంగంలో దేశానికి మార్గనిర్దేశకంగ తీర్చిదిద్దే అవకాశం కల్పిస్తుందని మంత్రి తెలిపారు. డా. వివేక్ వెంకటస్వామి మంత్రికార్మిక మరియు మైనింగ్ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# నేడు ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుక

## సినీ ప్రముఖులు, ప్రఖ్యాత కళాకారులతో అత్యద్భుతమైన మెగా ఈవెంట్ ...ఈవెంట్ రంగ దిగ్గజాలు హాజరు





**విశాఖజిల్లా నివాస్ న్యూస్ జూలై 15**

విశాఖ నగర నడిబొడ్డున ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుక కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు వైజాగ్ ఈవెంట్ మేనేజర్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు సందీప్ కుమార్, షరీఫ్ ఖాన్ లు సంయుక్తంగా తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ బీచ్ రోడ్ లో గల గాదిరాజు ప్యాలెస్ లో బుధవారం రాత్రి ఈమా అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ వేడుకలో భాగంగా ఈవెంట్ రంగంలో ప్రతిభ వంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్లు, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు, ఈవెంట్ ఇండస్ట్రీలో భారీ ప్రొడక్షన్ లు గల దిగ్గజాలకు అవార్డులు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ముంబై , కలకత్తా , బెంగళూరు, ఢిల్లీ తదితర నగరాల నుంచి సెలబ్రిటీ కళాకారులు ఈ ఈవెంట్ లో ప్రదర్శన ఇచ్చేందుకు విశాఖకు వస్తున్నారని చెప్పారు. అనంతరం ఈ అవార్డుల వేడుకకు ప్రధాన స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న కామాక్షి క్రాఫ్ట్ అధినేతలు వెంకటేష్ ,సిరి దంపతులు మాట్లాడుతూ విశాఖలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ హంగులతో జరుగుతున్న ఈ ఈవెంట్ రాష్ట్రంలోనే ఒక ఐకాన్ గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ ఈవెంట్ కు స్పాన్సర్ గా వ్యవహరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సినీ నటుడు సమీర్, గాదిరాజు పాలెస్ జీఎం మధు, ఈమా కార్యవర్గ సభ్యులు కామేష్ పాలూరి, సురేష్ కుమార్, జి ఎన్ రాజు, సంతోష్ కుమార్, , ఆనంద్ మోహన్, ఆశ పట్నాయక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


# 5 హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా . జార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ తర్లోక్ సింగ్ చౌహాన్ . కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ విభు బఖ్రు. గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అశుతోష్ కుమార్ . పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలీ.

# యెమెన్ లో రేపే కేరళ నర్సు నిమిషాకు మరణ శిక్ష అమలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

హౌతీ రెబల్స్ అధీనంలో యెమెన్, ఆ దేశంతో ఎలాంటి అధికారిక సంబంధాలు లేని ఇండియా.. యెమెన్‌లో ఆమెకు శిక్ష తప్పించేందుకు ఎవరితో మాట్లాడాలో అర్థం కానీ స్థితిలో ఇండియా..యెమెన్‌లో రేపు అనివార్యంగా కనిపిస్తున్న నిమిషా మరణ శిక్ష..శోకసముద్రంలో కుటుంబ సభ్యులు.


# మంగళవారం ఉదయం 9:45కు ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు.



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 15**

మ.12:30కి అమిత్‌షాను కలవనున్న చంద్రబాబు.. 2 రోజుల పాటు కేంద్రమంత్రులను కలవనున్న చంద్రబాబు. మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీ మెట్రో ఎండీతో భేటీ.. రాత్రి 7 గంటలకు అశ్విని వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ. రేపు మ.2:30కి సి.ఆర్ పాటిల్‌తో చంద్రబాబు సమావేశం.. రేపు సా.4:30కి నిర్మల సీతారామన్‌తో బాబు భేటీ. రేపు రాత్రి ఢిల్లీలోనే చంద్రబాబు బస.

# మరికొన్ని గంటల్లో భూమిపైకి శుభాంశు శుక్లా



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

యాక్సియం–4 మిషన్లో భాగంగా అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా మరికొన్ని గంటల్లో భూమిపైకి చేరుకోనున్నారు. మ.3.01 గంటలకు కాలిఫోర్నియాకు సమీపంలో ఉన్న పసిఫిక్ సముద్ర జలాల్లో ఆయన దిగనున్నారు. ఆ తర్వాత ఆయనను క్వారంటైన్కు తరలిస్తారు. కాగా జూన్ 25న శుభాంశు నింగిలోకి వెళ్లిన విషయం తెలిసిందే. దాదాపు 18 రోజులపాటు ఆయన స్పేస్లో పలు ప్రయోగాలు చేశారు.

# ఆదాయానికి మించిన ఆస్తులు ఏ సి బి అదుపులో మురళీధర్ రావు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన ఇరిగేషన్ మాజీ ఈ. ఎన్ సి.మురళీధర్ రావును ఏ సి బి.అదుపులోకి తీసుకుంది. బంజారాహిల్స్‌లోని నివాసంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆయనను అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ మురళీధర్ను పలుమార్లు విచారించింది. కాగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈయన 2024 ఫిబ్రవరిలో రాజీనామా చేశారు.

# జాతీయ వైద్య కమిషన్ చైర్మన్ గా అభిజాత్ సేథ్ నియామకం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) నూతన చైర్మన్ గా అభిజాత్ సేథ్ ను ప్రభుత్వం నియమించింది. డా.బి.ఎన్. గంగాధర్ స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం ఈయన 'జాతీయ వైద్యశాస్త్రుల పరీక్షల మండలి' (ఎన్బీఈఎంఎస్) అధిపతిగా ఉన్నారు. నీట్–పీజీ పరీక్షలు ఆగస్టులో ఉన్నందున ఈ పదవిలోనూ సేథ్ అప్పటివరకు కొనసాగుతారు.


# చాలా బాధాకరమైన విషయం ఇది చూసిన వాడు ఎవడైనా మసీద్ అంటాడా

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**



జూలై 15 పురాతన శివాలయం నీ ముస్లిం రాజులు - ఈద్గా,మల్కా మహల్ ముస్లిం ప్రార్థన స్థలంగా ఉపయోగిస్తున్నారు గుంటూరు, పేరేచర్ల కి కేవలం 5 కిలోమీటర్ల దూరం గ్రామంలో 3 రోజుల నుంచి వెతుకుతున్న, google, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, రాజీవ్ మల్హోత్రా రాసిన పుస్తకంలో కానీ దీనికి సంబంధించిన విషయాలు దొరుకుతాయేమోనని ఎక్కడా లేవు...ఎక్కడో ఉన్న కాశీ,మధుర సంభల్, జరిగిన నష్టాన్ని తెలుసుకొని తిరిగి సాధించుకుంటున్నాం కానీ మన పక్కనే ఉన్న ఇలాంటి వాటిని ప్రపంచానికి హిందూ సమాజానికి తెలియజేసే మన దేవాలయాలను తిరిగి మనం సాధించుకుందాం నా వంతు ప్రయత్నం నేను మొదలు పెట్టాను... ఇలాంటి మన రాష్ట్రం లో కూడా చాలా ఉన్నాయి భగవంతుడు ఎప్పుడూ అవకాశం ఇస్తాడో.... పోరాటానికి సిద్ధంగా......ఉన్నా ము

# ముంబైలో టెస్లా కార్ల షోరూం ప్రారంభం 'వెల్‌కమ్' చెప్పిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 15**

బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో గల మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో షోరూం షోరూం ప్రారంభోత్సవానికి హాజరైన దేవేంద్ర ఫడ్నవీస్ భారత్‌లోనే పరిశోధనలు, అభివృద్ధి దిశలో టెస్లా ఆలోచించాలన్న ఫడ్నవీస్ ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా సంస్థ భారతదేశంలో తన మొట్టమొదటి షోరూమ్‌ను ప్రారంభించింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో షోరూమ్‌ను తెరవడం ద్వారా ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించింది. ఈ షోరూమ్ ప్రారంభోత్సవానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హాజరయ్యారు. టెస్లా సంస్థకు భారతదేశంలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. అంతేకాకుండా, భారతదేశంలో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్తు ప్రణాళికలపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఫడ్నవీస్ మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ కార్లు భారతీయ మార్కెట్‌ను పూర్తిగా మార్చబోతున్నాయని అన్నారు. ముంబై నగరం ఎల్లప్పుడూ ఆవిష్కరణలకు, స్థిరత్వానికి ప్రసిద్ధి అని కొనియాడారు. తాను 2015లో మొదటిసారి టెస్లా కారులో ప్రయాణించానని, భారత్‌లో ఇలాంటి వాహనం ఎంతో అవసరమని అప్పుడే భావించానని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. టెస్లా భారతదేశానికి రావడానికి పదేళ్లు పట్టిందని, ముంబై ప్రజలు, భారతీయులు టెస్లాను తప్పకుండా ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశంలో టెస్లాకు మంచి మార్కెట్ ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, అందుకు అనుగుణంగా విధానాలను రూపొందించిందని తెలిపారు. షోరూమ్ ప్రారంభం శుభసూచకమని, భవిష్యత్తులో భారతదేశంలో అన్ని రకాల పరిశోధనలు, అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నానని అన్నారు. టెస్లా సంస్థ కూడా ఆ దిశగా ఆలోచిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వీళ్ళను చుస్తే ఎవరో గుడికి వెళ్లిన భక్తులు అనుకున్నారు కదా ... కానీ కాదు వీళ్ళందరూ పోలీస్ లు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



జూలై 15ఇక నుండి కాశి విశ్వనాథ్ ఆలయం పరిసరాల్లో డ్యూటీ చేసే అందరి పోలీస్ లు ఖాకి డ్రెస్ కాకుండా ఇలా పూర్తి హిందూ సంప్రదాయం ప్రకారం దోతి,, కుర్తా,,కండువా,, బొట్టు,, రుద్రాక్ష మాల ధరించి డ్యూటీ చేస్తారు గత సంవత్సరం వారణాసి కమీషనర్ మోహిత్ అగర్వాల్ దీనికి శ్రీకారం చుట్టారు. వారణాసి లో ఎప్పుడైనా ఎవరు అయిన ఇలా ఊహించామ గుళ్ళల్లో పోలీస్ లు ఇలా సాంప్రదాయ డ్యూటీ చేస్తారు అని..మన దేశానికి సరైయిన నాయకుడు" ఉంటే అన్ని సాధ్యమే.

# పాలకుల నిర్లక్ష్యంతోనే సమ్మెలోకి పారిశుధ్య కార్మికులు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హిందూపురం : మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేస్తు గత 22 రోజుల నుంచి మున్సిపల్ వర్కర్స్–ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో దీక్షలను చేస్తున్నా పాలకులు, అధికారుల్లో కనీస స్పందన లేక పోవడంతోనే బుధవారం నుంచి విధులను బహిష్కరించి నిరవదిక సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు పేర్కొన్నారు. పారిశుధ్యకార్మికులు మున్సిపల్ కార్యలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారానికి 22వ రోజుకు చేరాయి. మంగళవారం జరిగిన దీక్షలకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా సిఐటియు, నాయకులు, కార్మికులు మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదాలు చేశారు. అనంతరం జెడ్ పి శ్రీనివాసులు మాట్లాడుతు పారిశుధ్య కార్మికులు 22 రోజుల నుంచి శాంతి యుతంగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు నిరసన దీక్షలు చేస్తున్న పాలకులు, అధికారులు ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ కార్మికుల 17 రోజుల సమ్మె సందర్భంగా మున్సిపల్ పరిపాలన అధికారులు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి మార్చుకోవాలన్నారు. ప్రధాన సమస్యలతో పాటు స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిన్ ఫెడరేషన్ అధ్యక్షకార్యదర్శులు మల్లికార్జున, జగదీష్, కోశాదికారి ఆనంద్, నాయకులు రామచంద్ర, బాబయ్య, మూర్తి, శంకరా, చంద్రశేఖర్, కుమార్, బాలాజీ, చంద్ర, మూర్తి, కవిత మ్మ గంగ రత్నమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 17న చలో విజయవాడ చేపట్టి రాష్ట్ర మున్సిపల్ సచివాలయాన్ని ముట్టడిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు వినూత్న నిరసన తెలిపారు. ఆకులు తింటూ తమ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆకులు అలుములు తిని బ్రతకాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వంతో చర్చలు జరిపినప్పుడు ఈనెల 5న వేతనాలు పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోనందున తాము ఈ నెల 12 నుంచి వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

# రక్షణ రంగాన్ని మరింత బలోపేతం దిశగా భారత్ అడుగులు

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి దాయాది దేశంతో పాకిస్తాన్ తో ఆపరేషన్ సింధూర్ సక్సెస్ తర్వాత భారత్ తన రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశ సముద్ర రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఒక కీలకమైన ముందడుగు పడింది. ఇందులో భాగంగానే మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ రూ. 5 వేల కోట్ల పెట్టుబడి ద్వారా నౌకా నిర్మాణ సామర్థ్యం పెంచుతోంది. మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ రూ.4,000 నుండి రూ.5,000 కోట్ల పెట్టుబడితో తన నౌకదళాన్ని దుర్భేద్యమైన శత్రు వ్యవస్థగా తీర్చి దిద్దుతోంది. ఈ మధ్య పాకిస్తాన్ తో జరిగిన ఉద్రిక్త పరిణామాల మధ్య అరేబియన్ సముద్రంలో నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత తీసుకున్న కీలక నిర్ణయమని చెప్పుకోవచ్చు.

రెండు కొత్త బేసిన్లు ఏర్పాటు

ఈ ఆపరేషన్‌లో భారత నౌకాదళం చూపిన తెగువకు సముద్రశక్తిని మరింతగా పెంచాలన్న దిశగా ప్రణాళికలు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. ప్రస్తుత ముంబై క్యాంపస్ సమీపంలోని 10 ఎకరాల సముద్ర ప్రదేశాన్ని తిరిగి పొందిన ఏం డి ఎల్, అక్కడ రెండు కొత్త బేసిన్లు ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తోంది. దీని ద్వారా పెద్ద నౌకలు, సబ్‌మేరిన్లను ఒకేసారి నిర్మించడమే కాకుండా మరమ్మతులు కూడా చేయగల సామర్థ్యం కూడా ఏర్పడుతుంది.

ఎం డి ఎల్ ఒకేసారి 11 సబ్‌మేరిన్లు,10 వార్‌షిప్స్

ఈ తాజా విస్తరణతో ఎం డి ఎల్ యొక్క డెడ్‌వెయిట్ హ్యాండ్లింగ్ సామర్థ్యం 40 వేల టన్నుల నుంచి 80 వేల టన్నులకు కానుంది. అంటే రెండింతలు పెరుగుదల కానుంది. దీంతో పాటుగా నవా శేవా పోర్ట్‌లో ఇప్పటికే 37 ఎకరాలు పొలాలను సేకరించిన ఎం డి ఎల్.. భవిష్యత్తులో 2 లక్షల డెడ్‌వెయిట్ టన్నుల సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. డెడ్‌వెయిట్ టన్నులు అనేది ఒక ఓడ మోయగల గరిష్ట బరువును సూచిస్తుంది. ఇది ఓడలో ఉన్న కార్గో, ఇంధనం, నీరు, సిబ్బంది, సామాగ్రి



మొదలైన వాటి బరువును కలిగి ఉంటుంది.

ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాదళాన్ని చైనా కలిగి ఉంది

ప్రస్తుతం భారత నౌకాదళానికి ఈ సంస్థ రూ.1.06 లక్షల కోట్ల విలువైన రెండు మెజర్ సబ్‌మెరైన్ ప్రాజెక్టులపై పని చేస్తోంది. ఇవి భారత్ యొక్క అండర్‌సీ వార్‌ఫేర్ సామర్థ్యాలను కొత్త స్థాయికి తీసుకెళ్లనున్నాయి. భారత్‌లో నౌకా నిర్మాణం వేగంగా పెరుగుతున్నప్పటికీ పొరుగుదేశం చైనా కన్నా తక్కువగానే ఉంది. 370కి పైగా నౌకలతో ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాదళాన్నిచైనా కలిగి ఉంది. అయితే స్వదేశీ మౌలిక సదుపాయాల పెంపు ద్వారా ఈ గ్యాప్‌ను తగ్గించేందుకు భారత్ కృషి చేస్తోంది .

# ఉలవపాళ్ళ మరియు దామవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది






దగదర్తి నివాస్ న్యూస్ ప్రతినిధి దగదర్తి మండలంలోని ఉలవపాళ్ళ మరియు దామవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే కిరణ్ కుమార్ రెడ్డి, శాస్త్రవేత్త, సేద్య విభాగం కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు వారు మాట్లాడుతూ జీవన ఎరువులు వాడకం వలన రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తద్వారా ఖర్చు తగ్గించుకోవడమే కాకుండా మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని తెలియజేశారు. అజోస్పైరిల్లమ్,/ మరియు పొటాష్ సాలిబులైజింగ్ బ్యాక్టీరియా వంటి జీవన ఎరువులను పేడ ఎరువులో కలిపి నాటిన 20 రోజుల లోపల పొలంలో చల్లడం ద్వారా ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చని తెలియజేశారు తద్వారా 20 శాతం ఎరువులను తగ్గించుకోవచ్చని తెలిపారు. పి.శ్రీధర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని అదేవిధంగా ఆగస్టు 15 వరకు పంట బీమా నమోదుకు అవకాశం ఉందని కావున ప్రతి రైతు వరి పంట బీమా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీజ, శ్రీకాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆస్తుల వివాదంలో జగన్ వర్సెస్ విజయమ్మ.. తీర్పు రిజర్వ్

హైదరాబాద్, నివాస్ న్యూస్ ప్రతినిధి ఆస్తుల వివాదంపై జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్సీఎల్‌టీ)లో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిటిషన్లపై మంగళవారం విచారణ పూర్తయింది. ఆస్తుల వ్యవహారంలో వైఎస్ జగన్, ఆయన సోదరి వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మల మధ్య వివాదం నెలకొంది. దీంతో ఆస్తుల వివాదంపై ఎన్సీఎల్‌టీని వైఎస్ జగన్ ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన ఎన్సీఎల్‌టీ.. తన తీర్పును రిజర్వు చేసింది. సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ వాటాల వ్యవహారంలో వైఎస్ జగన్ వేసిన పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ సాగింది. అనంతరం ఈ కేసులో తీర్పును ఎన్సీఎల్‌టి రిజర్వు చేసింది.

సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తల్లి విజయమ్మకు వాటా అప్పగించారు. తిరిగి ఆ వాటను తమకు అప్పగించాలంటూ వైఎస్ జగన్.. తన పిటిషన్‌లో కోరారు. అందుకు సంబంధించి వాదనలు సైతం వినిపించారు. అలాగే సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ న్యాయవాది, వైఎస్ జగన్ తరఫు న్యాయవాది, వైఎస్ షర్మిల తరఫు న్యాయవాది తమ తమ వాదనలు వినిపించారు. అయితే చట్టప్రకారం వాటాలు బదలాయించిన తర్వాత.. తిరిగి మళ్లీ ఆ వాటను తనకు అప్పగించాలంటే.,. ఇరు వైపులా అంగీకారం ఉండాల్సిన పరిస్థితి ఉంటుందని ఎన్సీఎల్‌టీ దృష్టికి న్యాయవాదులు తీసుకు వెళ్లారు. ఈ సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వాటాలను తల్లికి వైఎస్ జగన్ ఇచ్చిన అనంతరం వాటిని తిరిగి అడిగే హక్కు లేదంటూ ఆ సంస్థ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు.ఒక్కసారి వాటాలను అప్పగించాక.. కంపెనీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు అటు వైఎస్ జగన్‌కు కానీ.. ఇటు వైఎస్ భారతీకి కానీ ఎలాంటి



హక్కులు లేవని సరస్వతి సంస్థ న్యాయవాది కోర్టులో వాదించారు. మరోవైపు గిఫ్ట్ ఇచ్చాక ఏకపక్షంగా అవగాహన ఒప్పందం రద్దు కుదరదంటూ వాదనలు సైతం ఈ సందర్భంగా నడిచాయి. ఇంకోవైపు విజయమ్మ తరఫు న్యాయవాది సైతం తన వాదనలు బలంగా వినిపించారు. ఎన్సీఎల్‌టీ సెక్షన్ 59 కింద పిటిషన్ వేసి వివాదం చేయడంలో వైఎస్ జగన్‌ది కుటిల పన్నాగమంటూ స్పష్టం చేశారు.

వైఎస్ జగన్, వైఎస్ భారతీలు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు.. తమ తమ పదవులకు రాజీనామా చేసిన తర్వాత.. కంపెనీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదంటూ ఎన్సీఎల్‌టీ ముందు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. వీరి వాదనలు విన్న ఎన్సీఎల్‌టీ తీర్పును రిజర్వు చేసి ఉంచింది.

# మేర యువ భారత్ పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్ డే

నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమ గోదావరి జిల్లా: తణుకు: జూలై 15: భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ పశ్చిమగోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో గణపవరం బ్లాక్ తణుకు పట్టణంలో శ్రీ మారుతి డిగ్రీ కళాశాల లో వరల్డ్ యూత్ స్కిల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని భారతమాత చిత్రపటానికి పూలమాలలు అర్పించి అనంతరం జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది. విద్యార్థులు జాతీయ గీతంతోసభప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన తణుకు హెడ్ కానిస్టేబుల్ ఎం శివకృష్ణ మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుండే నైపుణ్య అభివృద్ధి కలిగి ఉండాలని అలాగే ప్రభుత్వం అందిస్తున్న వివిధ వివిధ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు పట్ల



అవగాహన కలిగి ఉండాలని మొదటినుంచి ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రయత్నిస్తే ఏ ఉద్యోగమైనా సాధించవచ్చని ఆయన తెలిపారు. అనంతరం వివి రామారావు ఈ కార్యక్రమం ఉద్దేశించి వరల్డ్ యూత్ స్కిల్ డే ని 2014లోఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రతి ఏటా జూన్ 15న వరల్డ్ యూత్ స్కిల్ డే నినిర్వహించాలని తీర్మానించారు అని ఆయన మాట్లాడారు అలాగే 18 ఏళ్ల దాటిన విద్యార్థులు డ్రైవింగ్ నేర్చుకుని తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని అదేవిధంగా వాహనాలునడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా వెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఎన్ కనకయ్య మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ప్రతి స్కిల్ ప్రోగ్రాంలను విద్యార్థుల వినియోగించుకోవాలని ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. కచ్చితంగా విద్యార్థులకు అదనపు స్కిల్స్ కూడా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు మేరా యువ భారత్ వాలంటీర్ జుత్తిగా అరుణ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆ హీరో అంటే అమ్మడికి అంత క్రష్.. ఓపెన్ గా చెప్పేసింది



ఒకే ఒక్క పాట.. అందులోని ఒకే ఒక్క ఎక్స్ ప్రెషన్ తో ఇంటర్నెట్ ను షేక్ చేయటమే కాదు.. అశేష భారతానికి సుపరిచితం కావటమే కాదు.. దాదాపు ప్రతిఒక్క వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అయిన సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. గతంలో మీ అభిమాన నటుడు ఎవరు? అన్న ప్రశ్నను వేస్తే.. సమాధానం చెప్పేందుకు చాలా ఇబ్బంది పడేవారు. ఆచితూచి అన్నట్లు సమాధానం చెప్పేవారు. ఇప్పుడు సీన్ మారింది. మీకు ఇష్టమైన హీరో ఎవరంటే.. తడుముకోకుండా సమాధానం చెప్పేయటమే కాదు.. కొందరు హీరోయిన్లు అయితే ఏకంగా తాము ఇష్టపడే హీరోల పేరు.. క్రష్ ఉన్న హీరో పేరును కూడా చెప్పేస్తున్నారు. తాజాగా అలాంటి పనే చేశారు సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ అనే మూవీతో పాపులర్ అయిన ఆమె.. మలయాళం.. తెలుగుతో పాటు హిందీ మూవీలు కూడా చేశారు. తాజాగా ఆమె చూపు కోలీవుడ్ మీదకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో హీరో ధనుష్ కు సంబంధించిన విషయాల్ని తన ఇన్ స్టా లో షేర్ చేస్తూ.. అందరి అటెన్షన్ ను డ్రా చేస్తోంది. తాజాగా ఒక విలేకరి అడిని ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వటమే కాదు.. తన ఇన్ స్టాలో ధనుష్ కు సంబంధించిన పోస్టులు ఎందుకు పెడుతున్న విషయానికి జస్టిఫికేషన్ ఇచ్చేలా బదులు ఇవ్వటం గమనార్హం.

# ఆ భయంతోనే ఇంట్లో వెంటనే చెప్పలేదు

టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది.కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరంహీరోగా వచ్చిన కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు.



# బాప్ రే.. బీచ్ ని మరిగించిన నోరా వైరస్

డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి గురించి పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో ఇతర నాయికలతో పోలిస్తే చాలా స్పీడ్ గా ఉంటుంది. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో నెటిజనులకు కావాల్సిన ట్రీటిస్తూనే ఉంది. ఇటీవల నోరా తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో తన డ్యాన్స్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో నోరా ఒక బీచ్ లో తన గై గ్యాంగ్ తో కలిసి హీటెక్కించే బీట్ కి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. మనోహరి ఎప్పటిలాగే అందంగా కనిపించింది. నోరా ఫతేహి చిస్ బ్రౌన్ లేటెస్ట్ సాంగ్ 'కాల్ మి ఎవ్రీ డే ఇన్ మారిషస్..' కి డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసింది. ఆమె స్నేహితులు రజిత్ దేవ్ - మేకప్ ఆర్టిస్ట్ మార్స్ పెడ్రోజో కూడా చేరారు. నోరా బీచ్ లోని ట్రాక్ కోసం తన సాధారణ శైలిలో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఆకట్టుకునే ఈ డ్యాన్స్ వీడియోకి 'వైబింగ్ ప్రతిరోజూ కాల్ చేయండి'అని క్యాప్షన్ ని ఇచ్చింది.. వీడియోలో నోరా పింక్ బీచ్ బ్రా- డెనిమ్ మినీ షార్ట్లను ధరించి కనిపించింది. తన పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది గుండె -ఫైర్ ఎమోజీలను షేర్ చేసారు. అందాల నోరా డ్యాన్స్ స్కిల్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఆమె ఎక్కడైనా డ్రమ్స్ రోల్ విన్నా.. పాప్ బీట్ విన్నా వెంటనే నాగిని నృత్యంతో వెస్టర్న్ స్టైల్ డ్యాన్స్ లతో కట్టి పడేస్తుంది. బీచ్ లో నోరా ఫతేహి డ్యాన్సులకు వీక్షకులు కూడా జాయినయ్యేంత స్ఫూర్తిని నింపిందని చెప్పాలి. ఇంతకీ ఇది ఏ బీచ్ అంటే? థాయ్లాండ్ లోని ఉష్ణమండల బీచ్ ఇది నోరా ఎల్లప్పుడూ బీచ్ గాలిలో డ్యాన్స్ చేయడాన్ని చాలా సీరియస్గా తీసుకుంటుందని మనకు తెలుసు. గత సంవత్సరం నోరా ఫతేహి 'వన్ డ్యాన్స్' ఛాలెంజ్ని స్వీకరించినప్పుడు



ఇంటర్నెట్ లో యువతరం తమవైన డ్యాన్స్ కదలికలతో విపరీతంగా స్పందించారు. కానీ ఇప్పుడు అందరూ పింక్ బ్యాండో బికినీ- షార్ట్ లలో నోరాతో పోటీపడాలనుకోవడం ఖాయం. డెనిమ్ షార్ట్- పింక్ బ్యాండ్యూ బికినీ సెట్ లో నోరా చాలా స్పెషల్ గా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా .. ఐటమ్ భామగా భారీగానే ఆర్జిస్తోంది. విదేశీ ఈవెంట్లు... ఫ్యాషన్ ఈవెంట్లు ...ఇతర ప్రకటనల ద్వారాను ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది.

నివాస్ న్యూస్

# ఓపెన్ బాత్ రూంలోని బాత్ టబ్ లో ముద్దుగుమ్మ అందాల విన్యాసాలు



విశ్వక్సేన్ హీరోగా నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో హీరోయిన్ గా నటించిన రుక్సార్ ధిల్లాన్ మంచి గుర్తింపును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నటిగా పాపులారిటీని సొంతం చేసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ దక్కించుకోలేక పోతుంది. దాంతో సోషల్ మీడియాలో సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం మంది దృష్టిని ఆకర్షించాలి అనుకుందో ఏమో కానీ ఇలా అందాల ఆరబోతకు సిద్ధమయింది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు ఇన్స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ని ఇస్తుంది. తాజాగా ఓపెన్ బాత్రూంలో బాత్ టబ్ లో పడుకొని బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. బాత్ టబ్ లో ఉండి ఫోటోలకు ఫోజు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు.